నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023
NAGARKURNOOL
పేజీలు : 8
PAGES




వనపర్తి జిల్లా కేంద్రంలో గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ-కేవైసీ కోసం బారులుదీరిన ప్రజలు

# చలికాలం.. ఆరోగ్యం భద్రం

- వాతావరణ మార్పులతో చూపుతున్న ప్రభావం
- ఆస్తమా, దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలి
- కాచి చలార్చిన నీరు, వేడి ఆహారం తీసుకోవాలి
- నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు తప్పవంటున్న వైద్యులు

వివరాలు 4లో..

వారం రోజులుగా చలితో ప్రజలు గజగజా వణుకుతున్నారు. దీనికి తోడు తుఫాన్ల కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోతుండడంతో వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తెల్లవారుజామునుంచి మంచుకుతోడు చలిగాలులు వీచడంతో మధ్యాహ్నం వరకు కూడా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావడం లేదు. సాయంత్రం 4 గంటలు దాటిందంటే చాలు చలితో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీంతో ఉదయాన్నే విద్యాలయాలు, ఉద్యోగాలు, వివిధ పనులకు వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్తమా, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు చలిప్రభావానికి తోడు మారుతున్న వాతావరణ పరిస్థితులతో అనారోగ్యాల పాలవుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, చర్మంపై దద్దుర్లు రావడం వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

- మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, డిసెంబర్ 13



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఉదయం వేళ కమ్ముకున్న పొగమంచు

# ఈ కేవైసీ ఇక్కట్లు

- గ్యాస్, ఆధార్ లింక్‌కు తొందరేం లేదు..
- చివరి తేదీ అంటూ ఏమీ ఉండదు
- గ్యాస్ ఏజెన్సీల వద్ద నిరీక్షణ అక్కర్లేదు
- చివరి వినియోగదారుడి వరకూ అప్‌డేట్
- రూ.500 సిలిండర్‌కు, ఈ కేవైసీకి సంబంధం లేదు
- స్పష్టం చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు
- పుకార్లను నమ్మొద్దని అధికారుల సూచన

వివరాలు 4లో..



వంట గ్యాస్ కనెక్షన్లను త్వరగా అప్‌డేట్ చేసుకోవాలన్న పుకార్లను నమ్మిన వినియోగదారులు ఏజెన్సీ కార్యాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఈ నెలాఖరు వరకే గడువు ఉందని అసత్య ప్రచారాలు ఊపందుకోవడంతో బారులుదీరుతున్నారు. తెల్లవారకముందే గ్యాస్ ఏజెన్సీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వినియోగదారులు ఈ-కేవైసీ చేసుకోవాలని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆయా కంపెనీల ఏజెన్సీలు స్పష్టం చేస్తున్నాయి. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని, అప్‌డేట్‌కు చివరి తేదీ అంటూ ఏమీ ఉండదని సూచిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు ఈ-కేవైసీ చేసుకోవాల్సిన అవసరం ఏమీ లేదని అధికారులు చెబుతున్నారు. ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ఇష్టం వచ్చినప్పుడు వచ్చి అప్‌డేట్ చేసుకోవాలంటున్నారు.

- మహబూబ్‌నగర్, డిసెంబర్ 13

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రజల బారులు




# మధుర ఫలం పోషకాలు పుష్కలం

5

- రోగనిరోధక శక్తిని పెంచుతుంది
- మార్కెట్‌లో సీతాఫలాలకు భలే డిమాండ్
- ఒక్కోపండు ధర రూ.30
- మేలు చేసే సీతాఫలం చెట్టు ఆకులు





విద్యార్థినులతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే

# ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- విద్యావ్యవస్థకు పెద్దపీట వేసిన కేసీఆర్ సర్కారు
- ప్రభుత్వ బడులను అభివృద్ధి చేశాం
- నీట్, ఐఐటీ కోచింగ్ ఇప్పిస్తాం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

వివరాలు 8లో..